తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం 20 జూన్ 2026
పేజీలు : 8



Follow :

## చేనేత కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం

○ కాంగ్రెస్ పార్టీలో చేరిన చేనేత పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గ సభ్యులు

○ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విప్



**వేములవాడ, జూన్ 19 (జనంసాక్షి):** చేనేత కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ పట్టణంలో ఇటీవల జరిగిన చేనేత పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, ఉప అధ్యక్షులు తాటికొండ రాజయ్య, కార్యదర్శి పారవెల్లి రాజేశం, కోశాధికారి రాపెల్లి దేవదాసు, కార్యవర్గ సభ్యులు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఘన స్వాగతం పలికారు..అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేతపారిశ్రామిక సహకార సంఘానికి చెందిన సభ్యులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, నేతన్నల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం కాలంలో పేరుకుపోయిన చేనేత కార్మికుల బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే చర్యలు చేపట్టిందని చెప్పారు.నేతన్నల చిరకాల కోరిక అయిన యారం డిపోను వేములవాడలో రూ.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయడం ద్వారా చేనేత రంగానికి కొత్త ఊపిరి పోశామని విప్ పేర్కొన్నారు..చేనేత ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు గతంలో ఒక కోటి చీరల ఆర్డర్లను ప్రభుత్వం ఇచ్చిందని, ప్రస్తుతం కూడా నేతన్నలకు నిరంతర ఉపాధి కల్పించేలా కొత్త ఆర్డర్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగానూతనంగా ఎన్నికైన చేనేత పారిశ్రామిక సహకార సంఘ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ అధ్యక్షులు తుమ్ మధు, కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, ఇప్పపూల అజయ్, చేనేత కార్యవర్గ సభ్యులు దూసా రాజేశం, పులి సత్యనారాయణ, తాటికొండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు..

## హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగంలో అరుదైన రికార్డు

## యశోద హాస్పిటల్ హైదరాబాద్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 జనంసాక్షి:** హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగంలో అరుదైన రికార్డును నెలకొల్పింది.ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి, డాక్టర్. పి విజయ్ వర్మ బృందం ఇప్పటి వరకు 381 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి, ఎంతో మంది బాధితులకు పునర్జన్మ ప్రసాదించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్య నిపుణులు కిడ్నీ మార్పిడిలో తాము సాధించిన విప్లవాత్మక పురోగతిని వివరించారు.సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూపులు కలవడం ప్రధానం. అయితే, యశోద హాస్పిటల్స్ బృందం బ్లడ్ గ్రూప్ వేరుగా ఉన్న రోగులకు (ఎబిఒ-ఎనిఇన్‌ఎజిబిఒజిబిటిఎశ్రీవ ఎతీజీనిబజాశ్రీజీనిబి) కూడా విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి, వారు ప్రస్తుతం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయడంలో విజయం సాధించింది.

**వయోభారంతో సంబంధం లేకుండా చికిత్స:** శస్త్రచికిత్సల విషయంలో వయస్సు ఒక అడ్డంకి కాదని యశోద వైద్యులు నిరూపించారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో కూడా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి, వారి ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ మైలురాయిని చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్. పి విజయ్ వర్మ మాట్లాడుతూ.. "కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ అనేది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. కానీ, కిడ్నీ మార్పిడి వల్ల రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయి. మా బృందం సాధించిన ఈ 381 ట్రాన్స్‌ప్లాంట్లు కేవలం సంఖ్య మాత్రమే కాదు, 381 కుటుంబాల్లో నిండిన వెలుగులు. రక్త గ్రూపులు వేరైనా కిడ్నీ మార్పిడి సాధ్యమే అన్న అవగాహన ప్రజల్లో పెరగాలి," అని పేర్కొన్నారు.యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ, దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా ఎదుగుతోంది.






## చెంచు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ముత్తారం జూన్-19(జనంసాక్షి)** సంచార జీవులైన చెంచు కుటుంబాలకు అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు ఆదేశించారు.శుక్రవారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో చెంచుల నివాస గృహలను,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను, ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా పారుపల్లి గ్రామంలోని సంచార జీవులైన 15 చెంచు కుటుంబాల వారికి అవసర మైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు,అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలని అధికారులకు తెలిపారు. పారుపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అడ్మిషన్లు అందించారు, అర్హులైన చెంచు కుటుంబాలకు కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా షెడ్ల నిర్మాణం పూర్తి చేపిస్తామని అన్నారు.

చెంచు కుటుంబాల కోసం ఇప్పటికే నిర్మించిన 10 గృహాలను పరిశీలించిన కలెక్టర్, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి జూలై 31 నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్, పాఠశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని లెవలింగ్ చేసి విద్యా అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సురేష్, ఏఈలు, డిఇలు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు మత్తు పదార్థాలు అమ్మితే

## కఠిన చర్యలు

○ విద్యాసంస్థలకు 100 మీటర్ల లోపు ధూమపానం, మద్యపానాలు నిషేధం

○ హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి

**హుజూరాబాద్, జూన్ 29 (జనంసాక్షి ) :** విద్యార్థులకు మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హుజూరాబాద్ ఏసిపి వి మాధవి హెచ్చరించారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు శుక్రవారం హుజురాబాద్ లోని విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న పలు పాన్ షాపులు, కిరాణం షాపులను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ... 18 సంవత్సరాల లోపు విద్యార్థులకు మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హుజూరాబాద్ ఏసిపి మాధవి హెచ్చరించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యా సంస్థలకు వంద మీటర్ల లోపు ఉన్న షాపుల వద్ద నిలువ ఉంచిన మత్తు పదార్థాలకు చెందిన సిగరెట్, గుట్కాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. విద్యాసంస్థల పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలకు సంబంధించిన విక్రయాలసే పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీల్లో హుజురాబాద్ పట్టణ సీఐ కరుణాకర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కవిత వ్యాఖ్యలపై జనసేన నేతల ఆగ్రహం

## వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్




**కరీంనగర్ టౌన్, జూన్ 19 ( జనంసాక్షి)** కల్వకుంట్ల కవిత ఇటీవల జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ కందుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు కవిత వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఈ సందర్భంగా కందుల రాజిరెడ్డి మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను కల్వకుంట్ల కవిత వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే కవిత ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన పద్ధతి కాదని అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడని, ఆయనపై విమర్శలు చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రయత్నించడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కవిత ఇకనైనా వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనసేన పార్టీ తరపున తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేస్తున్నారని, పార్టీ విస్తరణను అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ నాయకులు కాసరాజు పటేల్, పొన్నాల తిరుపతి, వీళ్ళ శ్రీనివాసరావు, రాజ్‌కుమార్, హరీష్, వేణుగోపాల్, మహేష్, కుమార్, గుండా శకుంతల, కుంట సుజాత, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ ఎంపీడీవో మనోహర్ రెడ్డి బదిలీ



**సిరికొండ జూన్ 19 (జనం సాక్షి):** సిరికొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) మనోహర్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయనను నిజామాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సిరికొండ మండలంలో తన విధుల నిర్వహణకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయగలిగానని పేర్కొన్నారు. మండలంలో పనిచేసిన కాలాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని, సిరికొండ ప్రజల ప్రేమాభిమానాలు తనకు ఎల్లప్పుడూ గుర్తుంటాయని తెలిపారు. కొత్త బాధ్యతల్లో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తానని ఆయన అన్నారు.

# అక్షరాల బాటలో తొలి అడుగు..

## కల్వచర్లలో సామూహిక అక్షరాభ్యాసం






**రామగిరి జనం సాక్షి :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు సర్పంచ్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మరింత మంది తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఉపాధ్యాయులు వేణుగోపాల్ తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించిన ఆటో డ్రైవర్‌ను అదుపులోకి

# తీసుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు

**కరీంనగర్ రూరల్, జూన్ 19, ( జనంసాక్షి)** మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు కరీంనగర్ రూరల్ పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా గంజాయి సేవించిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటన శుక్రవారం ఉదయం కరీంనగర్ రూరల్ మండలంలోని మొగ్దుంపూర్ గ్రామ బస్టాండ్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులను గమనించిన కొందరు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. కాగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అతను మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన దుర్గం సాగర్ (25), తండ్రి కొమురయ్య, వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ అని గుర్తించారు. అతను మత్తు పదార్థం సేవించినట్లు అనుమానం కలగడంతో పంచుల సమక్షంలో ప్రత్యేక పరికరంతో పరీక్ష నిర్వహించగా గంజాయి సేవించినట్లు పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. తదుపరి విచారణలో దుర్గం సాగర్ గత కొంతకాలంగా గంజాయి సేవించే అలవాటు ఉన్నట్లు అంగీకరించాడు. గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి గంజాయి సేకరించి సేవిస్తున్న సమయంలో పోలీసులు వస్తున్నట్లు గమనించి గంజాయిని అక్కడే పడవేసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుబడినట్లు వెల్లడించాడు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదుపరి వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించగా, వైద్య నివేదికలో కూడా గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. అనంతరం అతనిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి అతనిని వ్యసన విముక్తి కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం సమాజానికి హానికరమని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు

## కరీంనగర్ బస్టాండ్ స్టాల్స్‌లో ఆకస్మిక తనిఖీలు ఎంఆర్పీ ధరలకే వస్తువుల విక్రయం చేయాలని ఆదేశం



**కరీంనగర్, జూన్ 19 ( జనం సాక్షి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కరీంనగర్ బస్టాండ్ ఆవరణలో ఉన్న స్టాల్స్‌లో కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి. రాజు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు అందిస్తున్న సేవలు, వస్తువుల విక్రయ విధానాలను పరిశీలించిన ఆయన, స్టాల్స్ నిర్వాహకులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రయాణికుల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా అన్ని వస్తువులను కచ్చితంగా ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల హక్కులను పరిరక్షించడం తమ బాధ్యత అని పేర్కొంటూ, ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు వస్తువులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత స్టాల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే స్టాల్స్‌లో పరిశుభ్రతను పాటించడంతో పాటు నాణ్యమైన వస్తువులను మాత్రమే విక్రయించాలని సూచించారు. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు తీవ్రంగా పరిగణిస్తారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ తనిఖీల సందర్భంగా కంట్రోలర్ సీహెచ్‌ఎం రావు ప్రసన్నకుమార్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో గల పర్మిట్ రూములో అమ్మే తిను బండారాలు హోటళ్లపై అధికారులు ఆకస్మిక తనిఖీలు

**ముస్తాబాద్ జూన్ 19 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగలపల్లి లో కల్తీ ఆహారం పానీ పూరి తిని తీవ్ర అవస్థకు గురై ఆస్పత్రిలో చేరిన విషయం అందరికీ తెలిసినదే. ఇలాంటివి జిల్లాలో మళ్లీ పునరావతం కావద్దని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలో వివిధ ఓటర్లపై బిరియాని సెంటర్ లపై పాస్టపుడు సెంటర్ లపై పర్మిట్ రూములపై ప్రభుత్వ అధికారులు అకస్మాత్తుగా తనికి చేశారు. మండల కేంద్రంలో ని మూడు వైన్స్ లు సిండికేట్ అయ్యి మూడు పరిమిట్ రూములు ఏర్పాటు చేశారు. ఆ మూడు పర్మిట్ రూములలో అనేక మటన్, చికెన్, చాపలు ఫ్రై తో పాటు అనేక రకమైన తిను బండారాలు తయారు చేసుకుంటూ అమ్మతో ఉంటారు. ప్రతినిత్యం వందలాదిమంది ఆ పర్మిట్ రూముల్లో తాగి తింటుంటారు.

కూలి పని చేసుకుంటూ నిరక్షరాశులను ఆసరాగా చేసుకుని ఆదిక డబ్బు సంపాదించాలని ఒక సంకల్పంతో కుళ్లిపోయిన తినుబండారాలను అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఉదయం లేస్తే చాలు అనేక హోటలలో టిఫిన్ కోసం ఎంతో మంది వస్తుంటారు. కానీ ఆ యజమానులు చూచి శుభ్రత పాటించక పోవడం వల్ల అనేక రోగాలు వస్తున్నాయని పలు ఆరోపణలు రావడం తో అధికారులు శుక్రవారం ఆకస్మికతనికే నిర్వహించారు.

కొన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను మూసి వేశారు. ప్రతి హోటలలో నాణ్యమైన నూనె వస్తువులుతోపాటు ప్లేట్లో శుభ్రంగా ఉండాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఫారుక్, ఎంపీడీవో లచ్చాలు, మేజర్ గ్రామపంచాయతీ ఈవో రమేష్, జూనియర్ అసిస్టెంట్ బిక్షపతి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



### సిఎంసి మెడికల్ కళాశాల ప్రతిష్టను భంగపరిచేందుకు ప్రయత్నిస్తున్న వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

**తనపై తప్పుడు ఆరోపణలు నిరాధారమైన మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదు**

**డాక్టర్ షణ్ముఖ మహాలింగం**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (జనంసాక్షి):**
ఎటూఖీ, సిఎంసి యాజమాన్యంపై కొందరు వ్యక్తులు చేస్తున్న తప్పుడు, నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తిఎబతీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ షణ్ముగం మహాలింగం తెలిపారు. సిఎంసి మెడికల్ కళాశాల ప్రతిష్టను భంగపరిచేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, 200 కోట్ల పెట్టుబడితో కళాశాల ప్రారంభించేందుకు ప్రయత్నిస్తే దురుద్దేశ పూర్వకంగా తిఎబతీ సంస్థపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముగం మహాలింగం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిచ్పల్లి మండలం శుద్దపల్లిలో గల సిఎంసి మెడికల్ కళాశాల వ్యవహారంలో ఇరువర్గాల మధ్య జరుగుతున్న వివాదాలను వివరించారు. సిఎంసి క్యాంపస్‌లో జరిగిన ఘటనల నేపథ్యంలో ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేయకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఎఫ్ఐఆర్ నం.176/2026 ద్వారా సిఎస్ఐ సంస్థ ప్రతినిధులైన బి. విమల్ సుకుమార్, దయానంద్, కె వి ప్రసాద్,నిబంధనలకు విరుద్ధంగా కళాశాల లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అజ్జ శ్రీనివాస్ తో పాటు మరో ఇద్దరిపై ఈనెల 11న కేసు నమోదైనట్లు తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా కొందరు వ్యక్తులు సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో అసత్య ఆరోపణలు చేస్తూ తనపై డిచ్పల్లి పోలీస్ స్టేషన్లో మరోసారి తప్పుడు ఫిర్యాదు చేశారని చెప్పారు. తనతో సి ఎస్ ఐ సంస్థ ప్రతినిధులకు మధ్య ఎటువంటి చట్టబద్ధమైన ఎంఓయూ కుదరలేదని, నకిలీ ఐఏఎస్ పేరుతో తాను చలామణి అవుతున్నట్లు ఫిర్యాదు చేశారని వివరించారు. అయితే పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టకుండా గతంలో మాదిరిగానే ఏకపక్షంగా వ్యవహరించి తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలియజేశారు. ఇరు వర్గాల మధ్య జరుగుతున్న వివాదాన్ని విచారణ చేపట్టి పరిష్కరించాల్సిన పోలీసులు వివక్ష చూపుతూ నిరాధార ఆరోపణలతో తనపై కేసులు నమోదు చేయడం భావ్యం కాదని అన్నారు. తాము ఇప్పటికే మెడికల్ కళాశాల పునరుద్ధరణకై సుమారు 25 కోట్ల మేరకు నిధులు వెచ్చించామని, ఆర్థిక లావాదేవీల కు సంబంధించిన అన్ని సాక్షాలు తమ వద్ద ఉన్నాయని డాక్టర్ షణ్ముఘం మహాలింగం స్పష్టం చేశారు. ప్రస్తుతం కొందరు వ్యక్తులు సిఎంసి పేరును ఉపయోగించి కొందరితో లావాదేవీలు జరిపినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి చర్యలకు తిఎబతీ అనుమతి లేదని తెలిపారు.వైద్య కళాశాల నిర్వహణకు అవసరమైన సామర్థ్యం, అనుభవం, వనరులు ఐఎంఎస్ఆర్‌కు సమృద్ధిగా ఉన్నాయని, బయటి వ్యక్తుల సహాయం అవసరం లేదన్నారు. తనకు ఐఎంఎస్ఆర్ తరఫున ప్రాతినిధ్యం వహించే అధికారం లేదని కొందరు ఇఎఇ సభ్యులు, డా. అజ్జ శ్రీనివాస్ ఆరోపించడాన్ని తోసిపుచ్చారు. అజ్జ శ్రీనివాస్ పై ఇప్పటికే డిచ్పల్లి పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు కాగా, నాంపల్లి న్యాయస్థానంలో ఐదు కోట్లకు సంబంధించిన చెల్లుబాటు కానీ చెక్కుల విషయంలో మరో క్రిమినల్ వ్యాజ్యం పెండింగుల్లో ఉందని తెలియజేశారు. కొందరు అఎఇ ప్రతినిధులతో పాటు డాక్టర్ శ్రీనివాస్ పై ఇప్పటికే మరోమారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, అవసరమైతే సహకరించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్టోబర్ 2024 నుంచి సీఎస్ఐ టీఏ మెదక్ డయాసిస్‌తో కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు సిఎంసి క్యాంపస్‌లో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గత రెండేళ్లుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సమాజ సేవలను ప్రజలకు వివరించడంతో పాటు సంస్థపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలకు తెలియజేస్తున్నామని ఆయన వివరణ ఇచ్చారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయం: డిఇఓ మల్లికార్జున్

**జనం సాక్షి జూన్ 19 గాంధారి:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు అన్ని వసతులను అందజేయడమే ధ్యేయంగా పనిచేయాలని పాఠశాల సిబ్బందికి జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ ఆదేశించారు. వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని పొతంగల్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని అంతేకాకుండా పాఠ్యపుస్తకాలు నోట్బుక్లు పంపిణీ ఎంతవరకు వచ్చిందో అడిగి తెలుసు కున్నారు. మధ్యాహ్న భోజనం గురించి సమీక్ష నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని కూడా అందించాలని అంతేకాకుండా ప్రతిరోజు మెనూ పాటించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రంగారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై బీఎల్ఏలకు శిక్షణ



**సిరికొండ జూన్ 19 (జనం సాక్షి):**
సిరికొండ మండల రైతు వేదికలో శుక్రవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమానికి సంబంధించి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ)కు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రవీందర్‌రావు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన విధులు, నిబంధనలు, దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## మరమ్మతులు మరిచిన విద్యుత్ అధికారులు..



**ఆర్మూర్,జూన్ 19 (జనంసాక్షి):**
రైతుల పంట పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మరమ్మత్తులు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో పంట నష్టపోతున్నామని రైతులు నీలం మహేష్, మగిడ్డి గంగాధర్, దాసరి ఒడ్డెన్న ఆవేదన వ్యక్తం చేశారు.వివరాలలోకి వెళ్తే..ఆర్మూర్ మండలంలోని గోవింద్ పేట గ్రామంలో 14 మంది రైతులు 30 ఎకరాల పసుపు,మొక్కజొన్న,వరి పంట సాగు వర్షాలు లేక ఎండిపోతున్నాయని మండిపడ్డారు.వెంకటేశా బోడ శివారు 33/11 కేవీ ఏజీయల్ 2 ట్రాన్స్ఫార్మర్ గాలివానకు గత వారం రోజులు క్రితం కూలిపోయింది.విద్యుత్ అధికారులు వర్షానికి తెగిపడి ఉన్న విద్యుత్ స్తంభానికి నామమాత్రంగా మరమ్మత్తులు చేసి వెళ్లిపోయారు.విద్యుత్ స్తంభానికి,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ సరఫరా లేక రైతులకు తీవ్ర అంతరాయం ఏర్పడి పంట ఎండిపోయే స్థితికి చేరుకుంది ఆయకట్టు కట్టుప్రాంతంలో సుమారు 30 ఎకరాల్లో పంటలు ఎండి పోతే రెండు కోట్ల మేరా ఆస్తి నష్టం సంభవించే ప్రమాదం ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఎపంట నష్టం జరగకుండా అధికారులు స్పందించి సత్వరమే మరమ్మత్తులు చేయించాలని కోరారు. లేనియెడల అధికారుల కార్యాలయం ముందు రైతులందరినీ ఏకం చేసి ధర్నా నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

## దుకాణాలుగా మారిన ప్రైవేటు పాఠశాలలు

**ప్రవేట్ పాఠశాలల దోపిడినీ అరికట్టాలి- ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 19: జనంసాక్షి**
నిజామాబాద్ జిల్లాలో ప్రవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ కి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్కూల్ ప్రాంగణంలో పుస్తకాలు, యూనిఫామ్స్, షూ, టై , బెల్ట్ అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని, ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ రేట్లకు అమ్ముతూ వేలాది రూపాయలు ముక్కు పిండి అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల బలహీనతలను ఆసరా చేసుకొని అడ్మిషన్ ఫీజు,ల్యాబ్ , రోబోటిక్, గేమ్స్ పేరుతో ప్రైవేట్ పాఠశాలలు లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో ఒక్కో పాఠశాలను బట్టి నర్సరీ నుండి పదవ తరగతి వరకు పదివేల నుండి 1,50,000 వరకు అడ్డుగోలుగా ఫీజులు పెట్టి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు ,యూనిఫామ్ అమ్ముతున్న వాటిపైన చర్యలు తీసుకోవాలి, ఫీజులను నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్, నాయకులు మనోజ్,శ్రీకర్,భవాని,అరవింద్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# సిరికొండ ఎంపీడీవో మనోహర్ రెడ్డికి సన్మానం




**సిరికొండ, జూన్ 19 (జనం సాక్షి) :** సిరికొండ మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించిన కె.ఆర్. మనోహర్ రెడ్డిని సిరికొండ సర్పంచ్ సాయిచరణ్, ఉప సర్పంచ్ గ్రామ శోభన్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయిచరణ్ మాట్లాడుతూ, మనోహర్ రెడ్డి దాదాపు రెండు సంవత్సరాలుగా సిరికొండ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారని కొనియాడారు. మండల అభివృద్ధికి కృషి చేస్తూ, ఎవరు ఏ పని కోసం వచ్చినా కాదనకుండా సహకరించారని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధిలో ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మనోహర్ రెడ్డి ఎక్కడ విధులు నిర్వహించినా ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని ప్రమోషన్లు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొని మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయం



**చొప్పదండి, జూన్ 19 (జనం సాక్షి) :** తనపై ఆధార అభిమానాలతో ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు సేవకుడిలా పని చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న రాజన్నల సంఘ భవనం నాయీ బ్రాహ్మణ సంఘ భవనాల నిర్మాణ పనులకు నేడు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. తదుపరి చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కొలిమికుంట గ్రామంలో జరుగుతున్న ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పట్నాలకు హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ పాలక వర్గం, మార్కెట్ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ముగిసిన 'కృత్రిమ మేధ, డిజిటల్ శిక్షణ' తరగతులు

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన కృత్రిమ మేధ మరియు డిజిటల్ నైపుణ్యాల శిక్షణ తరగతులు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. ఈ ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ మాట్లాడుతూ, "నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలి. ముఖ్యంగా కృత్రిమ మేధ వంటి అత్యాధునిక అంశాలను నేర్చుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, విద్యా రంగంలో కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం అవుతుంది" అని పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, 'అన్నా-అక్క డిజిటల్ బోధన' కార్యక్రమంలో భాగంగా వచ్చే జులై మొదటి వారం నుండి వారికి కేటాయించిన ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లనున్నారు. అక్కడ వారు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కృత్రిమ మేధ మరియు డిజిటల్ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.
ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం ఒక గొప్ప పరిణామమని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నోడల్ అధికారులు, పాలిటెక్నిక్ లెక్చరర్స్ నితిన్ పవర్ మరియు రాఘవేందర్ రావు పాల్గొని విద్యార్థులకు 'హ్యాండ్స్-ఆన్' శిక్షణ అందించారు. కృత్రిమ మేధ ఉపయోగాలు, డిజిటల్ టెక్నాలజీలోని మెళకువలపై వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ అధికారులు ఏ. రాజేందర్, డాక్టర్ శారద,రాంప్రసాద్‌తో పాటు అధ్యాపకులు, శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ రద్దు చేయాలని రైతుల ధర్నా

గాంధారి, జూన్ 19 (జనం సాక్షి) : గాంధారి మండలం దుర్గం గ్రామంలోని రైతు వేదిక ముందు రైతులు శుక్రవారం భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం ాజుూకు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా యాప్' వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే ఆ యాప్‌ను రద్దు చేసి పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ మొదలై నాట్లు వేసే సమయం వచ్చినా యూరియా దొరకడం లేదు. ప్రభుత్వం తెచ్చిన యూరియా యాప్ గ్రామీణ రైతుల పాలిట శాపంగా మారింది. మా గ్రామంలో చాలా మంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు లేవు. ఉన్నా సిగ్నల్ సరిగా రాదు. యాప్‌లో బుక్ చేసినా ాూ రాదు, సర్వర్ డౌన్ అంటుంది. దీంతో అర్హులైన రైతులకు సమయానికి యూరియా అందడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. పొలం పనులు ఆగిపోయాయి. యూరియా వేయకపోతే పంట దిగుబడి పడిపోతుంది. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు కొనాల్సి వస్తోంది. రైతు కష్టాలు పట్టని ప్రభుత్వం యాప్‌ల పేరుతో కాలయాపన చేస్తోంది అని మండిపడ్డారు.
రైతులకు మద్దతుగా జిల్లా అధ్యక్షులు సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు మోజీ రామ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాళ్ళ డిమాండ్లు నెరవేరేలా చూడాలని కోరారు.
గతంలో మాదిరిగా సొసైటీలు, డీలర్ల ద్వారా నేరుగా యూరియా పంపిణీ చేయాలి.గ్రామాల్లో డిమాండ్‌కు సరిపడా యూరియా నిల్వలు వెంటనే అందుబాటులో ఉంచాలి.బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టి, రైతులను దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.రైతుల



సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించకపోతే మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం వరకు ఆందోళనలు ఉధృతం చేస్తామని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గం గ్రామ రైతులు, రైతు సంఘం నాయకులు గంగారాం, పెద్ద సాయిలు, శంకర్, రాగ్య నాయక్, లక్ష్మణ్, సంబాజీ తదితర రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కమ్మర్‌పల్లి, జూన్ 19 (జనంసాక్షి) :** మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం రోజున లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల బోనగిరి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం,ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్



చైర్మన్ సుంకేట బుచ్చెన్న,మాజీ అధ్యక్షుడు సుంకేట రవి,డీసీసీ నాయకులు మురళి,తిప్పిరెడ్డి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

◆ **సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపు**

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (జనంసాక్షి) :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 20,21,22 తేదీలలో మూడు రోజులపాటు మహబూబ్ నగర్ లో జరగనున్నాయని శనివారం 20 వ తేదీన మధ్యాహ్నం మున్సిపల్ టౌన్ హాల్ నుండి భారీ ప్రదర్శన ఉంటుందని, ప్రదర్శన అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంబీసీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ మహాసభలకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని గారు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సహా అగ్ర నాయకులంతా హాజరు కానున్నారని తెలిపారు. మహాసభలలో గత మూడు సంవత్సరాలలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు చేసిన పోరాటాలు సమీక్షించి, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి దానిని ఒక పథకంగా మార్చి ప్రజలకు ఉపాధిని దూరం చేస్తున్న యూనియన్ గవర్నమెంట్ విధానాలను సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో భూమిలేని పేదల కోసం చేసిన పోరాటాలను, పోరాట ప్రజల పట్ల ప్రభుత్వం అనుసరించి విధానాలను సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. మహాసభలకు జిల్లాలోని వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మీడియా కమిటీ వైస్ చైర్మన్‌గా గజవాడ నాగరాజు

**భిక్కనూరు, జూన్ 19 (జనం సాక్షి) :** తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మీడియా కమిటీ వైస్ చైర్మన్‌గా భిక్కనూరు పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గజవాడ నాగరాజును నియమించారు. మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం భిక్కనూరులో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు,రీజినల్ చైర్మన్ శనిశెట్టి గౌరీశంకర్ కలిసి గజవాడ నాగరాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆయనకు శాలువాతో



సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజవాడ నాగరాజు మాట్లాడుతూ, ఆర్యవైశ్య మహాసభ ఆశయాల సాధనతో పాటు సమాజ అభివృద్ధి,సేవా కార్యక్రమాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు,రీజినల్ చైర్మన్ గౌరీశంకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, కోశాధికారి కోడిప్యాక వెంకటేశం, ప్రతినిధులు పబ్బ నాగరాజు, చీకోటి నాగభూషణం,గంగెల్లి మధుసూదన్,పబ్బ కిరణ్,గంజి శ్రీనివాస్,శ్రీరామ్ కృష్ణమూర్తి, సిద్ధగిరి,అతిమాముల రమేష్, గౌరిశెట్టి రవికుమార్,జగదీశ్వర్, రమేష్, రాజయ్య, చంద్రమౌళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతనంగా నియమితులైన గజవాడ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## భిక్కనూరులో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**భిక్కనూరు, జూన్ 19 (జనం సాక్షి) :** భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత జన్మదినాన్ని పురస్కరించుకుని,మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ,పాలు,బ్రెడ్ పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం,యువత, రైతులు,నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు.దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు.దేశానికి మరింత సేవ చేసేలా ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,మండల అధ్యక్షులు నాగన్న గారి నరేందర్ రెడ్డి,మండల మాజీ అధ్యక్షులు భీమ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాజబాబు గౌడ్, బస్వాపూర్ సర్పంచ్ తుడుం పద్మ స్వామి,కర్నాల శ్రీను,పార్టీ ప్రజాప్రతినిధులు,జిల్లా, మండల,గ్రామస్థాయి నాయకులు కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి సేవించిన వ్యక్తి అరెస్టు

**రామగిరి, జూన్ 19 (జనంసాక్షి) :** నిషేధిత గంజాయిని సేవించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు రామగిరి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం పన్నూరులోని మంథని జేఎన్టీయూ కళాశాల వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వరంగల్ కి చెందిన కొలిపాక వినయ్ ( ప్రస్తుత నివాసం పన్నూరు) అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. గంజాయి సేవించడన్న అనుమానంతో కిట్టు ద్వారా పరీక్షించగా అతను గంజాయి సేవించాడని తెలిసింది. అదుపులోకి తీసుకొని విచారించగా తన స్నేహితుడి వద్ద కొంత గంజాయిని కొనుక్కొని వచ్చి త్రాగి వెళ్తున్నానని తెలిపాడు. ఇట్టి విషయంపై కేసు నమోదు




చేసి కోర్టు ద్వారా సదరు వ్యక్తిని డి అడిక్షన్ సెంటర్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి సేవించి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ కోరారు.

## నూతన బోరు మోటారు బిగింపు



**భిక్కనూరు, జూన్ 19 (జనం సాక్షి) :** భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామస్తుల భక్తుల అవసరాల పట్ల బస్వాపూర్ గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. బస్వాపూర్ రజక సంఘం సభ్యుల విజ్ఞప్తికి తక్షణమే స్పందించి,తన సొంతఖర్చులతో బోరు మోటార్‌ను ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు.

### భక్తులకు నీటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

బస్వాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ మాడివెలి మాచయ్య స్వామి, శీతలమ్మ మరియు ఈదమ్మ దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి. ఈఉత్సవాల సందర్భంగా ఆలయానికి పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి నీటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు బోరు మోటార్ అవసరమని రజక సంఘం సభ్యులు సర్పంచ్ తుడుం పద్మ స్వామి దృష్టికి తీసుకెళ్లారు.

సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్,ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించారు. తనసొంత నిధులతో నూతన బోరు మోటార్‌ను కొనుగోలు చేసి,ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయించారు.సర్పంచ్ చొరవతో దేవాలయానికి విచ్చేసే భక్తులకు తాగునీటితో పాటు ఇతర అవసరాలకు నీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

### సర్పంచ్‌కు రజక సంఘం కృతజ్ఞతలు

ఈ సందర్భంగా రజక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ... "మా విజ్ఞప్తిని ఆలకించి, సమస్యను తన సొంత సమస్యగా భావించి వెంటనే పరిష్కరించిన సర్పంచ్ తుడుం పద్మ స్వామికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న సర్పంచ్‌కు రజక సంఘం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనుల పత్రాల అందజేత



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన పత్రాలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ, స్మశాన వాటిక అభివృద్ధి ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, కౌన్సిలర్లు సత్యం, చిట్టిబాబు, మహేష్, భూపాతి ,వేణు మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి డిప్యూటీ తహసిల్దార్‌గా కళావతి బాధ్యతల స్వీకరణ

- ఘన స్వాగతం పలికిన రెవిన్యూ ఉద్యోగులు...

**చిగురుమామిడి, జూన్ 19 (జనంసాక్షి) :** చిగురుమామిడి మండల రెవెన్యూ డిప్యూటీ తాహసిల్దార్ గా పి కళావతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.గంగాధర మండలంలో పనిచేసి చిగురుమామిడికి బదిలీపై వచ్చిన కళావతికి రెవెన్యూ ఉద్యోగులు ఘనస్వాగతం పలికారు.చిగురుమామిడి డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన తాడ స్వరూపరాణి మూడు నెలల క్రితం తాహాసిల్దార్ గా పదోన్నతిపై వెళ్లడంతో ఆపోస్ట్ ఖాళీగా



ఉంది.ఇటీవల జరిగిన బదిలీలలో చిగురుమామిడికి వచ్చినట్లు ఆమె చెప్పారు.తహసిల్దార్ బదిలీ అయి వారం రోజులు గడుస్తున్న కొత్త తహసిల్దార్ బాధ్యతలు తీసుకోకపోవడం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో,డిప్యూటీ తహసిల్దార్ కళావతి రావడం మండల ప్రజలకు కొంత ఊరటను కలిగిస్తుంది.వీరు గతంలో కరీంనగర్ డిఆర్డీవో లో,గంగాధరలో,హుస్నాబాద్ లో విధులు నిర్వహించినట్లు చెప్పారు.మండల ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తామని,ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని డిప్యూటీ తహసిల్దార్ కళావతి కోరారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించిన ఎంఈఓ

**మల్యాల, జూన్ 19 (జనం సాక్షి) :** నూకపెల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్ శుక్రవారం ఎంఈఓ జయసింహారావు ప్రారంభించారు.సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రీ ప్రైమరీ స్కూల్ పిల్లలను చేర్పించినందుకు ప్రోత్సాహకంగా ఇంటి పన్ను,నీటి పన్నును గ్రామ పంచాయితీ భరిస్తుందని అవకాశాన్ని కల్పిస్తూ పాలకవర్గంతో తీర్మానించి ఆమోదించినట్లు తెలిపారు.



# టిటిసి మేనేజర్లు, ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందికి ఘన సన్మానం..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియాలోని టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ (టిటిసి)లో సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ఇంజనీర్ అశోక్ రావు, ఇన్స్ట్రక్టర్ సంగాల పద్మారావులను అలాగే టిటిసికి బదిలీపై వచ్చిన ఇంజనీర్లు డేవిడ్, యాకూబ్ పాషాలను ఈపీ ఆపరేటర్లు, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్లు ఘనంగా సన్మానించారు. రిఫ్రెషర్ ట్రైనింగ్‌కు హాజరైన ఈపీ ఆపరేటర్లు మండె శేషు కుమార్, హుస్సేన్ జాఫర్, గాజుల రామచందర్, పల్లె శంకర్, నీర్ల రవి, ఈపీ ఫిట్టర్లు కనకం రమణ య్య, ఆరె శ్రీనివాస్, దమ్మాల శంకర్, జాలిగం కుమారస్వామి, ఈపీ ఎలక్ట్రీషియన్లు వరికుట్టి శ్రీనివాస్, ఎం. నాగేశ్వరరావులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అశోక్ రావు, సంగాల పద్మారావులు సింగరేణి సంస్థలో ఎన్నో సంవత్సరాలు సేవలందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. సంస్థలో పనిచేసే ఉద్యోగులందరూ పరస్పర సహకారంతో సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తమకు ఆత్మీయంగా సన్మానం చేసిన రిఫ్రెషర్ ట్రైనింగ్ బ్యాచ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎం. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు ఉద్యోగ విరమణ పొందిన సిబ్బంది సేవలను కొనియాడారు. భవిష్యత్తులోనూ స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తూ, శేష జీవితం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్నేహబంధం గొప్పతనాన్ని తెలియజేస్తూ జీడీకే ఓసీపీ-3 ఫిట్టర్ కనకం రమణయ్య ఆలపించిన "అస్తి కన్నా దోస్తీ మిన్న" అనే పాట సభికులను ఆకట్టుకుంది. ఆయన గానానికి హాజరైనవారు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ మద్దెల కృష్ణ, క్లర్క్ మహేందర్‌తో పాటు టిటిసి సిబ్బంది పాల్గొని సన్మానితులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అగ్నివీర్ లో ఎంపికైన తొంటి అరవింద్ కు ఘన సత్కారం చేసిన సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్



**సుల్తానాబాద్,జూన్ 19 (జనంసాక్షి) :** మండలం లోని ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన తొంటి సదయ్య కుమారుడు తొంటి అరవింద్ భారత సైన్యం లో అగ్నివీర్ లోఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ క్రమశిక్షణతు, పట్టుదల, ఆత్మ విశ్వాసం పెంపొందించుకుని యువత ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. తొంటి అరవింద్ సాధించిన ఈ విజయం ఐతరాజుపల్లి గ్రామ, మండల యువతకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఇదివరకు మా గ్రామములో సైన్యం లో దేశ సేవ చేస్తున్న సీఆర్పీఎఫ్ ఈర్ల రవి కృతజ్ఞతలు తెలిపారు. మా అన్నయ్య 1988 లో బి ఎస్ ఎఫ్లో అపాయింట్ మెంట్ అయి దేశ సేవ చేస్తూ ప్రస్తుతం కమాండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. వారు ఇలా దేశ సేవ చేస్తున్నందుకు ముఖ్యంగా ప్రోత్సహించిన తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అగ్నివీర్ లో ఎంపికైన అరవింద్ వారి తల్లి దండ్రులకు మా గ్రామ పంచాయతీ పాలక వర్గం, మా గ్రామం తరుపున. అభినందలు తెలియ జేస్తు ,మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# వాకర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కు వినతిపత్రం

### - అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఆహ్వానం



**సుల్తానాబాద్,జూన్ 19(జనంసాక్షి) :** సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడానికి సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు ను మర్యాద పూర్వకంగా కలిసి,ఆదివారం జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, వాకర్స్ సభ్యులు ప్రతిరోజూ వినియోగిస్తున్న గ్రౌండ్‌లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రౌండ్‌లో ఉన్న జిమ్ పరికరాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాకర్స్,యువత వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జిమ్‌ను మరమ్మతులు చేయించి ఆధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వందలాది మంది ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వాకర్స్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పన, గ్రౌండ్ పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, లైటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై కూడా ఎమ్మెల్యే కు వినతిపత్రం సమర్పించారు. సభ్యుల సమస్యలను ఎమ్మెల్యే విజయ రమణారావు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేందుకు సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వాకర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు ఎమ్మెల్యే విజయ రమణారావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్, కోశాధికారి కామణి శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు, అమిరి శెట్టి రాజలింగం, వైస్ ప్రెసిడెంట్ పల్ల సురేష్, ముఖ్య సలహాదారులు,రాజేంద్రప్రసాద్ ప్రచార కార్యదర్శి సుంక వేణు, సహాయ కార్యదర్శి కొలిపాక రవీందర్, కామణి వెంకటేశం, లీగల్ అడ్వైజర్ కోడెం అజయ్, గుడ్ల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, బూడిద స్వామి, మద్దెల కొమురయ్య, రామకృష్ణ, దర్శనాల రామచంద్రం, ఉల్లంగుల శ్రీనివాస్, కొయ్యడ సంతోష్, జాన్వి శ్రీనివాస్,యోగా కోచ్, దేవరకొండ ప్రకాష్,సీనియర్ క్రీడాకారుడు ఎండి ముస్తఫా,వాకర్ సభ్యులు, ఎలగందుల మల్లేశం,పోడేటి వెంకటేష్, రమణ,కట్ల రాజమౌళి,ఎండి ఖాసిం,కొమురవెల్లి ప్రభాకర్,వాకర్ సభ్యులు సీనియర్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమృత్ వాటర్ పైప్ లైన్ నిర్మాణ వేగం పెంచాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,జూన్ 19(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణం లో ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు అమృత్ వాటర్ పైప్ లైన్ నిర్మాణం కోసం మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధా కృష్ణ నాల్గవ వార్డు పూసాల రోడ్ లోని శ్రీ చక్ర షాప్ గల్లిలో 15వవార్డు కు సంబంధించి వివేకానంద స్కూల్ గల్లీలో పైప్లైన్ ఏర్పాటు కోసం కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ ను పిలిపించి పైప్ లైన్ నిర్మాణం, వివిధ వార్డులలో వాటర్ పైప్ లైన్ లను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని బిరుదు కృష్ణ సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రమేష్,అమృత్ కాంట్రాక్ట్ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్,మునిసిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు





**సుల్తానాబాద్,జూన్ 19(జనంసాక్షి) :** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఆచరణలో పెట్టలేదని సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎర్రవెల్లి ముత్యంరావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) సుల్తానాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన దీక్షలు చేశారు. ఇందులో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం 26000గా నిర్ణయిస్తామని మిగతా సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తమ ఎన్నికల ప్రణాళికలో చేర్చి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం ఏ ఒక్కటి అమలు చేయలేదని, పైగా మున్సిపల్ కార్మికులు అనారోగ్యం బారిన పడిన, చనిపోయిన, రిటైర్మెంట్ అయినా వారి కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం పెట్టుకోవాలని నిబంధన గతంలో ఉండేది,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఉన్న హక్కును కూడా తొలగిస్తూ మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు అన్యాయం చేస్తున్నదని హెచ్చరించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వవలసిన బట్టలు, చెప్పులు, సబ్బులు, నూనెలు గత ఐదు సంవత్సరాల నుండి పెండింగులో ఉన్నాయని అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసిన ఇప్పటివరకు ఇవ్వలేదని, వాటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహించాలని యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా జూన్ 22న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని అప్పటికీ సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన దీక్షలలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాక మహేష్, సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు న్యాతరి రమేష్, ఆరెల్లి సురేష్, నాయకులు మాతంగి రాజమల్లు, మహంకాళి మల్లేష్, శ్రీనివాస్,చిలుముల రామ్మూర్తి, న్యాతరి లక్ష్మి, లతా,ఓదెలు,మధు,నర్సింగం,తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికులకు సైనికులతో సమాన గౌరవం, సౌకర్యాలు కల్పించాలి

## సీఐటీయూ నేత ఎడ్ల రమేష్



**కరీంనగర్ టౌన్, జూన్ 19 ( జనంసాక్షి)** సీఐటీయూ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన దీక్షల్లో సుమారు 250 మంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. ఈ దీక్షలను ప్రారంభించిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులకు కల్పిస్తున్న జీతభత్యాలు, సౌకర్యాల మాదిరిగానే సమాజ పరిశుభ్రత కోసం పనిచేస్తున్న సఫాయి కార్మికులకు కూడా తగిన వేతనాలు, సంక్షేమ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పే కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, రెండో పీఆర్సీ ప్రకటించి కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని, కేటగిరీ వారీగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని, రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కరీంనగర్ నగర కన్వీనర్ పులెల్ల మల్లయ్య, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, రాష్ట్ర మహిళా కన్వీనర్ ముక్కెర బుజ్జమ్మ, జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపల్లి పోచయ్య, కార్పొరేషన్ అధ్యక్షుడు మానుపాటి మల్లేశం, కార్యదర్శి దేవునూరి శ్యాంసుందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ, ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ పథకాలను చేయించుకోవాలి

## మేడిపల్లి కేడీసీసీ బ్యాంకు మేనేజర్ లక్ష్మణ్



**మేడిపల్లి,జూన్ 19 (జనంసాక్షి):** మేడిపల్లి మండలంలోని తోంబరావుపేట గ్రామానికి చెందిన గడ్డం నర్సారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవసత్తు మరణించడం జరిగింది. ఇతనికి కే డీ సీ సీ బ్యాంకు మేడిపల్లి శాఖ నందు సేవింగ్స్ ఖాతా కలిగి ఉన్నందున, తన ఖాతా నుండి ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద 436 రూపాయలు, ప్రధానమంత్రి సురక్ష బిమ యెజన కింద 20 రూపాయలు చెల్లించి నందున గడ్డం నర్సారెడ్డికి ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద 200000 రూపాయల చెక్కు, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద, కే డి సి సి బ్యాంక్ మేడిపల్లి మేనేజర్ లక్ష్మణ్, 200000 రూపాయల చెక్కును నామినిగా ఉన్న అతని భార్య గడ్డం లతకు ఇవ్వడం జరిగింది. మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తప్పని సరిగా పీఎంజేజేబివై మరియు పిఎంఎస్బివై ఇన్సూరెన్స్ లను చేపించు కోవాలని, అనుకోకుండా ప్రమాదాల బారిన పడినప్పుడు వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ డబ్బులు జీవనోపాధికి ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అంజయ్య, అసిస్టెంట్ మేనేజర్ లావణ్య బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## కిరాణా షాపులను తనిఖీ చేసిన ఎస్ఐ స్వాతి

**సైదాపూర్ జూన్ 19( జనం సాక్షి)**

సైదాపూర్ మండల కేంద్రంలో పాఠశాల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పాఠశాల సమీపంలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలను పరిశీలించి విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు, గుట్కా, మద్యం విక్రయించవద్దని దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కొప్పుల స్వాతి హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు ఆమె తెలిపారు.

# ఆదర్శానికి అద్దం పట్టిన నామపూర్ సర్పంచ్..

## ప్రభుత్వ బడిని ఎంచుకున్న గ్రామ సర్పంచ్ మాదాసు అనిల్




ముస్తాబాద్ జూన్ 19 (జనం సాక్షి) ప్రభుత్వ విద్యపై విశ్వాసాన్ని చాటుతూ నామపూర్ గ్రామ సర్పంచ్ శ్రీ మాదాసు అనిల్ తన కుమార్తె అభిజ్ఞాను (8 వ తరగతి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నామపూర్‌లో ప్రవేశం చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అందుబాటులో ఉన్నాయని విశ్వసించి తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అభినందనీయమని గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.హన్మంతరెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యను ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో. ఉపాధ్యాయులు భాస్కరా చారి, భాస్కర్, సుధాకర్, సుధాకర్, సువర్ణ, పీడీ శ్రీనివాస్, నాగేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిల్ గారికిప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# 19వ డివిజన్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం

## డివిజన్‌లో నీటి కొరత లేకుండా చర్యలు: కార్పొరేటర్ సుధగోని మాధవి-కృష్ణగౌడ్




**కరీంనగర్ కల్చరల్, జూన్ 19 ( జనం సాక్షి)** నగరంలోని 19వ డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో హనుమాన్ నగర్ ప్రాంతంలో కొత్త మంచినీటి పైప్‌లైన్ పనులను 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి-కృష్ణగౌడ్ శుక్రవారం ప్రారంభించారు. డివిజన్ ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి మంచినీటి సమస్యలు తలెత్తకుండా సమగ్ర చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అమృత్ పథకం కింద డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఆ పనులు పూర్తయ్యేలోపు డివిజన్‌లో ఇంకా పైప్‌లైన్ సౌకర్యం అందని కాలనీలన్నింటిలో కూడా కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. హనుమాన్ నగర్ ప్రాంతం నుంచి ప్రారంభమైన పైప్‌లైన్ పనులు దశలవారీగా డివిజన్‌లోని ఇతర కాలనీలకు విస్తరించనున్నాయని పేర్కొన్నారు. పైప్‌లైన్ పనుల కారణంగా తాత్కాలికంగా కొంత అసౌకర్యం కలిగినా ప్రజలు సహకరించాలని కోరారు. పనులు పూర్తయిన తర్వాత డివిజన్ ప్రజలకు తగిన ఒత్తిడితో, నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా నగరపాలక సంస్థ చర్యలు కొనసాగుతున్నాయని కార్పొరేటర్ పేర్కొన్నారు. డివిజన్‌లోని ప్రతి కాలనీకి సమానంగా తాగునీటి సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మజీద్, సాదిక్ గౌసీతో పాటు మున్సిపల్ వాటర్ సప్లై శాఖ సిబ్బంది పాల్గొన్నారు. పనుల పురోగతిని పరిశీలించిన వారు, నిర్ణీత గడువులోగా పైప్‌లైన్ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను కోరారు. దీంతో 19వ డివిజన్‌లో తాగునీటి సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దమావంది, జాడి జమాల్పూర్ గ్రామాలలో అమ్మ మాట - అంగన్వాడి బాట



**బోధన్, జూన్ 19 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెద్ద మావంది, సాలూర మండలం జాడి జమాల్పూర్ గ్రామాలలో శుక్రవాం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మ మాట – అంగన్వాడి బాటలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం క్రొత్తగా నమోదు చేయబడిన పిల్లలకి అంగన్వాడికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సీడీపీఓ నందిని మేడం, గ్రామ సర్పంచ్ శకుంతల, అంగన్వాడి సూపర్వైజర్ గోపి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి హరిత, పాఠశాల ప్రధానో పాధ్యాయులు సంజీవ్, లక్ష్మయ్య, జిల్లా ఐకెపి వివో అధ్యక్షురాలు సూర్యజ్యోతి, అంగన్వాడి టీచర్ సవిత తదితరులు హాజరయ్యారు. అలాగే సాలూర మండలం జాడి జమాల్పూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమములో భాగంగా అక్షరాభ్యాసము మరియు ర్యాలీ తీశారు. అనంతరం యూనిఫాం పంపిణీ కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగినేని జ్యోతి, సూపర్వైజర్ గంగవేణి, స్కూల్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి, అంగన్వాడి టీచర్ చంద్రకళ, ఏఎన్ఎం, ఆశా, తల్లులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

# ప్రత్యేక చొరవతోనే ధాన్యం కొనుగోళ్లు విజయవంతం

**○ రైతు బాంధవులు విజయ రమణ రావు ○ కృతజ్ఞతలు తెలిపిన సహకార సంఘాల కార్య దర్శులు**

**సుల్తానాబాద్,జూన్ 19(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొరవతోనే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోల్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని సహకార సంఘాల జిల్లా యూనియన్ కార్యదర్శులు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావును మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా, అత్యంత విజయవంతంగా ముగియడం వెనుక పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవ ఎంతో ప్రశంసనీయమని సహకార సంఘాల కార్యదర్సులు కొనియాడారు. ఈ సందర్భంగా, కొనుగోలు కేంద్రాల విజయవంతమైన ముగింపును పురస్కరించుకుని ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి, వారు అందించిన అపారమైన సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ధాన్యపు కొనుగోళ్ల ప్రారంభం నుండి ముగింపు వరకు రైతులకు ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే విజయ రమణారావు క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేశారని వారు పేర్కొన్నారు. లారీల కొరత రాకుండా చూడడంలో, మిల్లులకు ధాన్యం సజావుగా చేరేలా చేయడంలో రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడడంలో ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక శ్రద్ధ వల్లే ఈ యాసంగిసీజన్లో కొనుగోళ్లు ఇంత వేగంగా, పారదర్శకంగా ముగిశాయని స్పష్టం చేశారు.కార్యదర్శులు, సెంటర్ ఇంచార్జ్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మార్గదర్శకత్వంలో, క్షేత్రస్థాయిలో ఎండలను సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు శ్రమించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులను, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లను ప్రత్యేకంగా అభినందించారు.ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరి సేవలను ప్రశంసించారు.రైతు శ్రేయస్సే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తూ, కొనుగోలు కేంద్రాల విజయవంతానికి పూర్తి అండగా నిలిచిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులకి నియోజకవర్గ రైతాంగం సహకార సంఘాల తరఫున మరొక్కసారి సహకార సంఘాల కార్యదర్శులు జిల్లా యూనియన్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సహకార సంఘాల అధ్యక్షులు కేశెట్టి విక్రమ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు మదన్మోహన్,ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి బూర్గు సంతోష్,జిల్లా డైరెక్టర్ వల్ల కొండ రమేష్,సీఈవోలు సతీష్,సురేష్,రవీందర్ రెడ్డి,నబి యుద్దీన్, దేవేందర్, తిరుపతి,తదితరులున్నారు.





## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తహశీల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం

**సుల్తానాబాద్,జూన్ 19(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపుమేరకు స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కొరుతూ శుక్రవారం, సుల్తానాబాద్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జి.వో.272 సవరణ చేసి దొంగ బంగారం రికవరి కేసుల నుండి కాపాడలని, 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు రూపాయలు 5వేలు పెన్షన్ ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్వర్ణకార సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోలాస సత్యనారాయణ కందుకూరి ప్రకాశ్ రావు(పెద్దన్న)లతో పాటు కోశాధికారి కనపర్తి భాస్కర చారి వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి , కందుకూరిఈశ్వర చారి, చిలుముల వెంకటస్వామి, పోలాస ప్రదీప్ కుమార్, తిప్పర్తి తిరుపతి, మియాపురం సదానందం, ఎర్రోజు వేణు రావుల రాజు,పెందోటపృద్వీ,కట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ జూన్ 20 నుంచి ప్రారంభం. యూరియా కొరత లేదు

**- మండలంలో182 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలున్నాయి**

**- వ్యవసాయ అధికారి పైడితల్లి**



**సుల్తానాబాద్,జూన్ 19 (జనంసాక్షి) :**
వానాకాలం–2026 సీజన్‌కు సంబంధించి రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, సులభ తరంగా అందించేందుకు జూన్ 20వ తారీకు నుంచి యూరియా యాప్ ద్వారా కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి స్పష్టం చేశారు.ప్రస్తుతం మండలంలో 182 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఈ వానాకాలానికి సాగు అంచనా 24,410 ఎకరాల వరి 2000 ఎకరాల పత్తి సాగు ఉంటుందని దానికి సరిపడా యూరియా అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు.రైతులు ఒకేసారి ముందస్తుగా యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన సమయంలో మాత్రమే యాప్ ద్వారా బుక్ చేసుకొని తమకు నచ్చిన ఎరువుల దుకాణంలో యూరియా పొందవచ్చుని తెలిపారు. ఒకసారి యూరియా పొందిన రైతు తిరిగి అవసరమైతే 15 రోజుల అనంతరం మాత్రమే పొంద డా నికి అవకాశం ఉంటుందన్నారు. తద్వారా మండలంలోని ప్రతి రైతుకు సమానంగా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.రైతు సోదరి, సోదరులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ముందస్తు కొనుగోళ్లకు వెళ్లకుండా అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకొని ప్రశాంతంగా యూరియా పొందాలని మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి కోరారు.

## పానీ, పూరి బండ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక..**



**వేములవాడ, జూన్ 19 (జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారులు అధికంగా వినియోగించే పానీపూరి, చాట్ బండ్లతో పాటు హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల తయారీ, నిల్వ విధానాలు, ఉపయోగిస్తున్న ముడి సరుకుల నాణ్యతను తనిఖీ చేసి వ్యాపారులకు పలు సూచనలు చేశారు. చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యత లేని, అపరిశుభ్రమైన ఆహార పదార్థాలను విక్రయించవద్దని హెచ్చరించారు.ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా వ్యాపారం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష తెలిపారు.

## ఘనంగా పెద్దమ్మ బోనాల పండుగ

### అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, జూన్ 19 (జనంసాక్షి):**
వేములవాడ పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల పండుగ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో వెలిసిన పెద్దమ్మ - దుర్గమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో వేములవాడ ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ముఖ్యంగా ముదిరాజ్ బంధువులందరికీ ఈ పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక కౌన్సిలర్ వాసాల లావణ్య - శ్రీనివాస్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరి సతీష్, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, కందుల క్రాంతి, మాజీ ఎంపీటీసీ ఐలవేని రాజేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు మల్లికార్జున్, గొట్టం శంకర్, శ్రీనివాస్, మధు, పిల్లి సిద్ధార్థ, కూన బాబు, చెన్నవేని శ్రీనివాస్, గొట్టం దేవయ్య, దేవేందర్, రేగుల శ్రీధర్, మామిండ్ల మహేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్,జూన్ 19(జనంసాక్షి) :**
రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ వైస్ చైర్ పర్సన్ అంతటిపుష్పలత సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్,కౌన్సిలర్లు తొర్రికొండ ప్రభాకర్ ,సిద్ధ తిరుపతి ,నాయకులు కుమార్ ,కిషోర్ ,గర్గే శ్రీనివాస్, గాదాసు రవీందర్ ,నన్ను ,తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



వేములవాడ, జూన్ 19 (జనంసాక్షి): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 20, 21, 22 న నిర్వహించనున్న 'తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర మహాసభలను' వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీలో విలీనమైన అయ్యోరుపల్లి గ్రామంలో వ్యవసాయ కూలీల ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభల వేదికగా వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణపై తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.మున్సిపాలిటీలు, పట్టణాల్లో విలీనమైన గ్రామాల వ్యవసాయ కూలీలకు, నిరుపేదలకు ఉపాధి హామీ పథకం కింద కచ్చితంగా పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీల రేట్లను పెంచే విధంగా పార్లమెంట్‌లో ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని, ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని స్పష్టం చేశారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారీ వేతనాన్ని కనీసం 800 రూపాయలకు పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌లో జరిగే ఈ భారీ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ మాణిక్ సర్కార్, సీపీఐ(ఎం) రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు పలువురు అగ్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని వ్యవసాయ, ఉపాధి కూలీలు అంతా ఏకమై ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో పాటు అయ్యోరుపల్లి గ్రామస్తులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా

**- మద్యం సేవించి పట్టుబడిన 143 మంది మందు బాబులకు జరిమానాలు**

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**





**వేములవాడ, జూన్ 19 (జనంసాక్షి):** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకే నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 143 మంది బాబులను శుక్రవారం రోజు లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ మేఘన జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్ ,అలైవ్ కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు.మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ , రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం నేడు..

**- సింగరేణి అధికార ప్రతినిధి రవీందర్‌రెడ్డి..**



**గోదావరిఖని, జనంసాక్షి:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్‌జీ-1 ఏరియా ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక గోదావరి కళా ప్రాంగణంలోని జీఎం కాలనీ గ్రౌండ్‌లో సామూహిక యోగా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.అదేవిధంగా స్థానిక జీఎం కాలనీ గ్రౌండ్‌లో కూడా యోగా ప్రదర్శనలు,సామూహిక యోగాభ్యాసం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సింగరేణి ఆర్‌జీ-1 అధికార ప్రతినిధి రవీందర్‌రెడ్డి తెలిపారు.ఆర్‌జీ-1 ఏరియాలోని అన్ని గనులు, విభాగాలు, కార్యాలయాలలో కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం,ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకలకు స్థానిక పట్టణ ప్రజలు, గోదావరిఖని పరిసర ప్రాంతాల ప్రజలు, అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్మిక సంఘాల నాయకులు, యూనియన్ ప్రతినిధులు, సింగరేణి ఉద్యోగులు,అధికారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆర్‌జీ-1 ఏరియా అధికార ప్రతినిధి రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.



## 21 నుంచి గోదావరిఖని కూరగాయల మార్కెట్ హమాలీల సమ్మె..

**- కూలీ రేట్లు పెంచని హోల్‌సేల్ వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..**

గోదావరిఖని, జనంసాక్షి:

స్థానిక కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీల కూలీ రేట్ల పెంపు విషయంలో హోల్‌సేల్ వ్యాపారులు లేబర్ అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని, దీన్ని నిరసిస్తూ జూన్ 21 నుండి సమ్మెకు వెళ్తున్నామని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్, గోదావరిఖని కూరగాయల మార్కెట్ అధ్యక్షులు ఎంఏ గౌస్ తెలిపారు.శుక్రవారం ఉదయం 5 గంటలకు గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20లోపు కూలీ రేట్లు పెంచాలని హోల్‌సేల్ వ్యాపారులకు ఇప్పటికే నోటీసు ఇచ్చామని తెలిపారు.డిమాండ్ నెరవేర్చకపోతే 21వ తేదీ నుండి నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు.గత 7 సంవత్సరాలుగా కూలీ రేట్ల పెంపు కోసం పోరాటాలు, ఆందోళనలు చేసినా వ్యాపారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.శ్రమ దోపిడీకి పాల్పడుతున్న హోల్‌సేల్ వ్యాపారులపై లేబర్ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీమియా, గాలిపెల్లి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బాటలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు..

**- శ్రీరాంపూర్ గనుల సందర్శనకు నేతల బృందం..**

**- లీడర్లకు ఘన స్వాగతం పలికిన కందుల సంధ్యారాణి..**



**గోదావరిఖని, జనంసాక్షి:** గోదావరిఖని నడిబొడ్డున బీజేపీ శ్రేణుల నినాదాల హోరు, కార్యకర్తల కోలాహలం మధ్య శ్రీరాంపూర్ సింగరేణి గనుల సందర్శనకు బయల్దేరిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందానికి శుక్రవారం బస్టాండ్ ప్రాంగణంలో అత్యంత ఘనంగా అపూర్వ స్వాగతం లభించింది.డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి,కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు,ముధోల్ ఎమ్మెల్యే రామారావుపాటిల్,బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఉన్నారు.రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరిస్తూ, పుష్పగుచ్ఛాలు అందించారు.ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులతో పాటు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.అదే విధంగా భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ప్రతినిధులు కందుల సంధ్యారాణి నేతృత్వంలో సింగరేణి గని కార్మికుల దశాబ్దాల నాటి వేదనను,వారి న్యాయమైన డిమాండ్లను ప్రతిబింబించేలా ఒక సమగ్ర వినతిపత్రాన్ని నేతలకు సమర్పించారు.ఆ పత్రంలో కేవలం సమస్యలను ప్రస్తావించడమే కాకుండా, భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేసే కార్మికుల భద్రత, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాల పెంపు,అత్యాధునిక వైద్య సౌకర్యాల కల్పన, పదవీ విరమణ ప్రయోజనాలతో పాటు ఉద్యోగ భద్రత వంటి అత్యంత కీలకమైన ఐదు అంశాలను వివరించారు. స్పందించిన బీజేపీ ప్రజాప్రతినిధులు తాము కేవలం మొక్కుబడి పర్యటన కోసం కాకుండా, శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్, అండర్‌గ్రౌండ్ గనుల్లోని వాస్తవ పరిస్థితులను, మైనింగ్ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రత్యక్ష సవాళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే వెళుతున్నామని స్పష్టం చేశారు. నల్లబంగారం వెలికితీసే కార్మికుల కష్టాలను, వారి ఇబ్బందులను లోతుగా అధ్యయనం చేసి, వాటి శాశ్వత పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి గట్టిగా పోరాడుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. నేతల హామీతో సింగరేణి ప్రాంతంలో కొత్త ఆశలు చిగురించగా, ఈ కీలక పర్యటన కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి చిరకాల సమస్యల పరిష్కారానికి ఒక బలమైన ముందడుగు అవుతుందని కార్మిక సంఘాల నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్వాగత కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్, జక్కన బాలు, ఎల్తూరి సరిత, బూడిద హర్ష, బండారి శ్యాంపటేల్, అంకరి భరత్, రాజ్‌కుమార్‌చారి, బియ్యాల మహేందర్, వకుళాభరణం వేణు, కొట్టే ప్రవీణ్, మీస వికాస్, సిలారపు కళ్యాణ్, గుండబోయిన పృద్వి, చింత అంజి,గన్న శ్రీనివాస్, అరవింద్ ,తోట రవి,సింగారం శ్రీకాంత్ ,రేకుర్తి సందీప్,వంశీ,రేకుర్తి సందీప్,ఏరుకొండ తిరుపతి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## యైటింక్లయిన్‌కాలనీ ప్రాంతాన్ని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం..

**- రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహాంకాళి స్వామి..**

**గోదావరిఖని, జనంసాక్షి:** యైటింక్లయిన్‌కాలనీ ప్రాంతాన్ని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.వార్డు సందర్శనలో భాగంగా ఆయన శుక్రవారం 19వ డివిజన్ అల్లూరులో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మారెల్లి సుశీలా రాజిరెడ్డి డివిజన్ సమస్యలను ఆయనకు వివరించడంతో పాటు ప్రత్యక్షంగా చూపించారు. మెయిన్ రోడ్డులో పెట్రోల్ బంక్ ప్రక్కన ఉన్న పెద్ద కాలువలో పూడిక తొలగించడంతో పాటు అస్తవ్యస్థంగా ఉన్న కారణంగా కాలువలో నీళ్ళు సరిగా పోవడం లేదని గమనించి యంత్రాలతో భారీ కచ్చా కాలువ తీయించారు.స్థానికులు, నాయకులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి శ్రమదానం చేసి రోడ్డు ప్రక్కన ఉన్న రాళ్ళు, చెత్త తీసి ట్రాక్టర్‌లలో వేసి దూరంగా తరలించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ పిచ్చిచెట్లతో నిండిపోయి కాలువ ద్వారా ప్రవహించే నీటికి సరైన మార్గంలేక సుమారు ఐదు డివిజన్లలో వరద ముంచెత్తుతున్న నేపథ్యంలో కాంక్రీట్‌తో పక్కా వరద కాలువ నిర్మించడానికి ఎంఎల్ఏ చర్యలు తీసుకున్నారని అన్నారు. కాలనీలో మంచినీటి కొరత రాకుండా మరో ఉపరితల జలాశయం నిర్మించడానికి స్థలం గుర్తించామని త్వరలో పనులు కూడా ప్రారంభం అవుతున్నాయని అన్నారు.ఎవ్వరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఒక మహాయజ్ఞంలా చేపట్టిన ఈ అభివృద్ధి పనులు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఈ నగరాన్ని స్వచ్ఛమైన అద్భుత నగరంగా తీర్చిదిద్దాలనే ఎంఎల్ఏ చేస్తున్న ప్రయత్నంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలం దించేందుకు సరిపడా సిబ్బందిని నియమించాలని, సమయ పాలన పాటించేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, టిపి ఎస్ నవీన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగ భూషణం, మెప్మాసిఓఊర్మిళతదితరులు పాల్గొన్నారు.